# ఘనంగా నాట్స్ బే ఏరియా వార్షికోత్సవం

Back



అమెరికాలో తెలుగుజాతికి అండగా నిలిచే  ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్... బే-ఏరియాలో తెలుగువారికి మరింత చేరువ అవుతోంది . నాట్స్ బే-ఏరియా వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని.. ఏర్పాటు చేసిన వేడుకలకు తెలుగువారి నుంచి విశేష స్పందన లభించింది. డిసెంబర్ 15 వ తేదీన జరిగిన ఈ వార్షికోత్సవ వేడుకకు అతిథి ఇండియన్ క్యూజన్ వేదికగా మారింది..దాదాపు రెండు వందల మందికి పైగా తెలుగువారు  ఈ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఆరోగ్య సదస్సు..

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు... మరి, ఆ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి.. ఫిట్ గా ఎలా ఉండాలి. ఐటీ ఉద్యోగులు తమ ఆరోగ్యంపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై నాట్స్ బే ఏరియా చాప్టర్ .. తెలుగువారి కోసం ఆరోగ్య సదస్సు నిర్వహించింది.. ఆరోగ్య నిపుణురాలు రచన.. సాటి తెలుగువారికి ఎన్నో అమ్ూల్యమైన సూచనలు అందించారు.

## సంపద మెళుకువలు..

ఆరోగ్య సంపదతో... ధన సంపద కూడా ముఖ్యమే అని భావించిన నాట్స్ తన బేఏరియా వార్షికోత్సవం లో సంపద నిర్వహణపై కూడా  సదస్సు నిర్వహించింది. లడ్డి జ్యోతి వెల్త్ మేనేజ్ మెంట్ పై విలువైన ప్రసంగం చేశారు. ఈ సదస్సుకు విచ్చేసిన వారికి అమూల్యమైన సలహాలు, సూచనలు అందించారు.

## మీ అభిమానమే నాట్స్ కు కొండంత అండ...

నాట్స్ పై ప్రతీ ఒక్కరు చూపిస్తున్న అభిమానమే... రోజు రోజుకీ  నాట్స్ పరిధిని పెంచుతుందని నాట్స్ బే ఏరియా సమన్వయ కర్త శ్యాం జాగర్ల మూడి  అన్నారు.

నాట్స్ బే ఏరియా వార్షికోత్సవం సందర్భంగా ఆయన నాట్స్ లక్ష్యాలు.. సాధించిన విజయాలను సమగ్రంగా వివరించారు. అమెరికాలో తెలుగుజాతికి అండగా నిలబడటంలో  నాట్స్ ఎప్పుడూ ముందే ఉంటుందన్నారు. బే ఏరియాలో నాట్స్ కు మద్దతిస్తున్న తెలుగు కుటుంబాల సంఖ్య క్రమ క్రమంగా పెరగడాన్ని ఆయన తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంలో నాట్స్ చరిత్ర సృష్టించిందని అన్నారు.  భారతదేశంలో అనాధ పిల్లల విద్యకు నాట్స్ అందిస్తున్న చేయూత గురించి  శ్యాం జాగర్లమూడి వివరించారు. అమెరికాలో తెలుగు కుటుంబాలు ఇస్తున్న ప్రోత్సాహంతోనే  ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. భవిష్యత్ లో నాట్స్ పరిధి మరింతగా విస్తరిస్తుందన్నారు. నాట్స్ అనేది ఓ కుటుంబం లాంటిదని..ఎవరికి ఏ కష్టం వచ్చినా అది అండగా నిలబడుతుందని శ్యాం జాగర్లమూడి తెలిపారు.

NRIVA, టీసీఏ సంస్థల సహకారంతో నాట్స్ భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలను బే ఏరియాలో చేపడతుందన్నారు. ఇక బే ఏరియాలో ప్రవాసాంధ్ర ప్రముఖులు విజయ్ చవ్వా నాట్స్ కు ఇస్తున్న మద్దతును కూడా శ్యాం జాగర్లమూడి కొనియాడారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి..  బే ఏరియాలో వైద్యశిబిరాలు, రక్త దాన శిబిరాలు నిర్వహించాలని భావిస్తుందని శ్యాం తెలిపారు. తనకు నాట్స్ బే ఏరియా టీం సభ్యుల నుంచి అందుతున్న సాయం మరువలేనిదని అన్నారు.

## సినిమా వార్తలు


'ఓ మై గాడ్' టు గబ్బర్‌సింగ్-2


ఇండస్ట్రీలో బ్యాక్‌బోన్ ఉండాల్సిందే!


హీరో చదివిన కాలేజీలోనే ఆడియో!


భారీగా తరలివచ్చారు!


విడుదలకు సిద్దమైన 'కామదేవి'


నన్ను ఎవరైతే నమ్మలేదో వారంతా నమ్మారు: సందీప్

మరికొన్ని

### శ్యాం జాగర్లమూడికి ఘన సత్కారం

ఇక నాట్స్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శ్యాం జాగర్లమూడిని బేఏరియాలో ప్రముఖ వ్యాపార వేత్త సురేష్ కట్టాతో పాటు.. ఇక ఇప్పటికే రాణి దావూలూరి, రాజా జక్కిలటి, సుమన్ భార్గవ, నాగేశ్వరరావు  సోమ, కిషోర్ లాంటి తెలుగు ప్రముఖులతో పాటు NRIVA టీం కుచెందిన కృష్ణ ఎలిశెట్టి., రవిచంద్ర అనంత లు

ఘనంగా సత్కరించారు. నాట్స్ వార్షికోత్సవ సభకు విచ్చేసిన తెలుగువారికి.. నాట్స్ పరిధిని పెంచేందుకు తోడ్పడుతున్న ప్రతీ ఒక్కరికీ రాజా జక్కిలాటి ప్రత్యేక  కృతజ్ఞతలు  తెలిపారు. శ్రేయ సోమ ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యానికి ఈ వార్సికోత్సవ అందరి నుంచి మంచి ప్రశంసలు లభించాయి.  ఇక నాట్స్ బే ఏరియా వార్షికోత్సవంలో తెలుగింటి విందు పసందు చేసింది. అమ్మ చేతి వంటలను గుర్తు చేసింది.

**View Event Gallery**

Like our Page for Political, NRI & Entertainment News

https://www.facebook.com/telugutimesusa

**EXPLORE RELATED CONTENT...**

- ఘనంగా నాట్స్ బే ఏరియా వార్షికోత్సవం
- లోక్‌సత్తా ఆధ్వర్యంలో విభజనపై రౌండ్ టేబుల్ సమావేశాలు

Home About Us Contribute Advertise with Us Contact Us Sitemap

© 2013 తెలుగుటైమ్స్.నెట్ I All rights reserved.